


స్టాండింగ్ నించి బస్సు బయలుదేర బోతుంది. లోపల కొంచెం ఉక్కగా వుంది. డ్రయివరు, కండక్టరు కాఫీ కెళ్ళారులావుంది. బస్సు బయల్దేర టానికి మరో ఐదు నిమిషాలు టైం వుంద నగా బస్సులో ఎక్కిన అతని వైపుచూసి-

"హల్లో హరీ!" - అన్నాను.

నన్ను చూసి వాడు ఓ చిరునవ్వు పారేసి లేడీస్ సీట్ వైపు చూస్తున్నాడు.

ఎవరబ్బా వీడి చూపులను గ్రోలే ఆ మదవతి? - అని ఒక్కక్షణం ఫోకస్ చేశాను. నా చూపులను. వెంటనే నా రెటీనా మీద పడిన ఆ ఫిగర్, ఫోకల్ లెంగ్త్‌ను కంపోజ్ చేసుకుని, నాలోనాకే నవ్వొస్తుం డగా - మిత్రునికి నా ప్రక్కన ప్లేస్ ఆఫర్ చేశాను.

"ఏరా, రాధాకృష్ణ!. ఎంతవరకు జర్నీ!.... పోనున్నారేనా?" - అన్నాడు అప్పుడప్పుడు చూపులను ఆ పిల్లవైపు ఫోకస్ చేస్తూ. స్టేట్ ఎక్స్‌ప్రెస్ సిగరెట్ పొగను స్టైల్‌గా వదులుతూ!"

"అవున్రా బాబూ!.... ఏంచేస్తున్నావ్! పిల్లలా"? - అంటూ వాడి మాగ్నెట్ విజన్‌ని నావైపు డైవర్ట్ చేసుకున్నాను.

"ఛంపావ్ పో!.... పెళ్ళే కాలేదు. ఇంకా పిల్లలేమిట్రా? - అన్నాడు.

"అవున్లే ఊరినిండా పాలు దొరుకు తుంటే...."

"ఆపరా బాబూ!.... అది సరే ఎవర్రా ఆ అమ్మాయి"? - అని నా వైపుచూస్తూ, సిగరెట్ ఆఫర్ చేశాడు.

"నో - థాంక్స్!" అని - "ఏం, ఆ అమ్మాయి అంతబావుందా?" అన్నా.

# ఆశయం

సి. హెచ్. ప్రసాద్ బాబు



"ఒరే ఫూల్! - నీలో యింకా మార్పు రాలేదురా!.... బ్యూటీ అంటావా?.... ఏంజల్.... ఏంజల్‌రా!.... నాకిప్పుడని పిస్తుంది...."

"ఏమని?"

"చేసుకుంటే యిటువంటి పిల్లనే చేసు కోవాలని."

ఇంతలో బస్సు బయల్దేరింది. వేగంగా వెళ్ళే బస్సుతోబాటు నా ఆలోచనలుకూడా వేగంగానే కదుల్తున్నాయి.

"కృష్ణా!"- అన్న మావాడి పిలుపుతో ఆలోచనలకు బ్రెయిన్ క్లియర్ చేశాను మావాడి మాటలు, సంవత్సరం క్రితం పూర్తిచేసిన ఏమ్ కాలేజీ విషయాలపైన. ఆ తరువాత ఏవో కొన్ని పిచ్చాపాటి కబుర్లతోబాటు, వాళ్ళ టవున్లోనే క్రొత్తగా కట్టబోయే, ఎ. సి. థియేటర్‌వరకు వెళ్ళి ఆగాయి. ఇంతలో నేను దిగవలసిన పొన్నూరు స్టాండింగ్ వచ్చింది.

నేను బస్సుదిగి విండో దగ్గరకొచ్చి, వీలుంటే నెక్స్ట్ ట్రిప్పులో ఒకసారి యింటికి రమ్మని చెబుతున్నాను. ఇంతలో వాడి ఫీలింగ్స్ మారటం చూసి- వాడి చూపువైపు నా దృష్టి నిలిపాను. ఇందాక వాడు బస్సులో చూసిన.- ఏంజల్ అని వాడిచేత అనబడినటువంటి ఆ అమ్మాయి రెండు చంకలక్రింద కర్రల సాయంతో రిక్షావైపు నడుస్తుంది. ఒక విధంగా చెప్పా లంటే ఎంతో భారంగా కదుల్తుంది. వాడి ముఖంలో మారుతున్న రంగులు నానించి దూరం కాకముందే—

"హరీ!.... ఏమిటి అలా ఐపోతు న్నావ్....?" అన్నాను.

ఇంతలో బస్సు కదిలింది. ఇంజను హోరులో వాడేదో చెబుతున్నాడు. నాకయితే ఏమీవినిపించలేదు. కదులుతున్న బస్సులో నించి- కదుల్తున్న వాడిచేతికి, నేను టాటా! చెబుతూ ముందుకి కదిలాను.

* * *

పెళ్ళి పందిరి కళకళ లాడకపోయినా. ఆర్భాటంలేకుండా సింపుల్‌గా వుంది పురోహితుడి మంత్రాలతో, ముహూర్త సమయానికి తాళికట్టాను. నలుగురూ అక్షింతలు జల్లుతున్నారు.

పెళ్ళి హడావిడి పూర్తయింతరువాత—

మైక్‌లో వినిపిస్తున్న చదివింపుల పేర్లలో - "హరి!" అన్నపేరు విని ఆ వైపు చూశాను.

ముస్తాబై, అచ్చు సినిమా హీరోలా వున్న వాడ్ని చూసి నవ్వుతూ చెయ్యి వూపాను. కానీ వాడేదో తప్పుచేసిన వాడిలా తల వంచుకుని ముందుకి కదల సాగాడు.

"హరీ!" - అని పిలుస్తూ, వాడ్ని సమీ పించాను.

"ఏరా, ఫోంచెయ్యకుండా వెడు తున్నావ్!.... నీ ఫ్రెండ్ మీద కోపమా?"

"సారీరా, కృష్ణ.... నాకు కొంచెం అర్జంటు పని...."

"నోమోర్ ఎక్స్‌ప్లనేషన్!.... కమాన్ నిమిత్రుడి భార్యని చూడకుండా!.... పరి చయం చేస్తాను రారా!.... అంటూ వాడి కళ్ళల్లోకి చూశాను.

"ఎందుకురా నన్నింకా బాధపెడ్తావ్!.. ఆరోజు బస్సులో ఆ అమ్మాయే, నీ ఉడ్ బీ అని తెలియదు. నాలాంటివారుఆశయాలను గురించి లెక్చర్ ఇస్తారు.... కానీ...."

## సైకో - సెక్సో - థెరపి

సంతానమునకు, గర్భ నిరోధమునకు, సుఖ వ్యాధులు, బహిస్టు వ్యాధుల నివారణకు, వక్షోజ సౌందర్యం కొరకు, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం, అంగం చిన్నదైనచో, నరముల బలహీనత గొట్టి వీర్య వృద్ధికి, వృద్ధాప్యములో యవ్వన శక్తి పొందుటకు, ధాతు పుష్టికి, ఇంకా అనేక సాంసారిక సమస్యల పరిష్కారమునకు సంప్రదించండి.

డా॥ వై. వి. యస్. మోహనరావు,
11-19-28, దుర్గగుడి ఒర్నింగ్, బ్రాహ్మణవీధి,
విజయవాడ-520 001.

Suvarna